క్లుప్తంగా

వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు

రోలుగుంట: కె.నాయుడుపాలెం పంచాయతీ శివారు అంట్లపాలెం గ్రామంలో భక్తులు వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించుకున్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గురువారం ఆ గ్రామానికి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. మండల నాయకులు కె.నాయుడుపాలెం సర్పంచ్ గుములూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

నాతవరం : ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా తప్పు ఒప్పులను బాధ్యతగా సరి చేయాలని ఎస్.ఎస్.వి.శ్రీనివాసనాయుడు అన్నారు. గురువారం పోలింగ్ బూత్ అధికారులు, సూపర్‌వైజర్లతో ఆయన సమావేశమయ్యారు. ప్రతి పోలింగ్‌బూత్‌లో మరణించిన, వలసపోయిన ఓటర్లను తొలగించాలన్నారు.

కింగ్ కోబ్రా హల్‌చల్



చీడికాడలో పట్టుకున్న కింగ్ కోబ్రా

మాడుగుల రూరల్ : చీడికాడ రామచంద్ర వీధిలో బుధవారం రాత్రి కింగ్ కోబ్రా హల్‌చల్ చేసింది. 16 అడుగుల పొడవు కలిగిన కింగ్ కోబ్రా హల్‌చల్ చెయ్యడంతో స్థానికులు అందోళన చెందారు. దీంతో అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత సిబ్బంది ఒకరు చాకచక్యంగా కింగ్ కోబ్రాను పట్టుకొని కోనా అవతలి వైపున అడవిలో వదిలి వేశారు.

129 మందికి ఫ్యామిలీ డాక్టర్ సేవలు

కె.కోటపాడు : వైద్య సిబ్బంది వివరించే ఆరోగ్య జాగ్రత్తలను ప్రజలు పాటించడం ముఖ్యమని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సుబ్రమణ్యం అన్నారు. మేడిచర్ల గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను నిర్వహించారు. 129 మందికి ఆరోగ్య పరీక్షలు జరపడంతో పాటు ఉచితంగా మందులు అందించారు. నెలకు రెండుమార్లు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా వైద్యం అందించనున్నట్టు వైద్యాధికారి తెలిపారు. హెల్త్ విజిటర్ అచ్చియ్యమ్మ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 15వ విడత ప్రజా వేదిక

కె.కోటపాడు : మండలంలో 2022–23 కాలంలో ఉపాధి పనుల ద్వారా జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజావేదిక కార్యక్రమాన్ని జరపనున్నట్టు ఏపీవో అప్పలరాజు తెలిపారు. 32 పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనులపై ఆయా గ్రామాల్లో పరిశీలన చేయడంతో పాటు గ్రామసభలను కూడా నిర్వహించినట్టు అప్పలరాజు తెలిపారు. ఇందుకు సంబంధించి మండల స్థాయిలో సామాజిక తనిఖీల అనంతరం ప్రజావేదిక కార్యక్రమాన్ని జరుపుతున్నట్టు తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు.

కొత్తకోట రోడ్డు విస్తరణపై తొలగని సందిగ్ధం

రావికమతం : కొత్తకోట మెయిన్ రోడ్డు విస్తరణ పనులపై సందిగ్ధం నెలకొంది. వ్యాపారులు, అధికారులు నాయకులతో ఇప్పటికి 20 సమావేశాలు జరిగినా ఎవరి నిర్ణయం వారిదే అన్నట్టుగా ఉంటుండడంతో పనులు జరగడం లేదు. భీమునిపట్నం నర్సీపట్నం రహదారిలో కొత్తకోట మేజర్ పంచాయతీ పరిధిలో రోడ్డు మరీ ఇరుగ్గా ఉంది. 15 ఏళ్ల క్రితం సమీప గ్రామాలలో 70 అడుగుల మేర విస్తరణ పనులు జరగ్గా అప్పట్లో కొత్తకోటలో నిలిచిపోయింది. అయితే ప్రస్తుతం చోడవరం మండలం గంధవరం నుంచి రోలుగుంట మండలం వెలంకాయపాలెం వరకూ న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులు రూ.102 కోట్లతో విస్తరణ పనులు జరుగుతుండగా కొత్తకోటలో 100 అడుగుల మేర విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. అయితే భవన యజమానుల వత్తిడి మేరకు 80 అడుగులకు కుదించారు. ఈ మేరకు మార్కింగ్ కూడా ఇచ్చినా వ్యాపారులు మాత్రం మరలా 50 అడుగులకు కుదించాలని పట్టుబడుతున్నారు. గురువారం కూడా పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆర్‌అండ్‌బీ జేఈ జయరాజ్ ఎంత చెప్పినా వారు ససేమిరా అనడంతో ఈ సమావేశమూ అర్ధంతరంగానే ముగిసింది.

జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



మల్లాంలో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

- సచివాలయాల పరిధిలో సందడిగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు
- సంక్షేమ పథకాల ఫ్లెక్సీల ఆవిష్కరణ



పల్లెకు పోదాం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజు.



సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ అప్పలనర్స



ముకుందపురంలో బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రామధర్మజ, రాజారామ్ తదితరులు



వాకపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సత్యం, భాస్కరరావు, బాబురావు.



సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీవద్ద ఎంపీపీ, నేతలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ మణికుమారి



అప్పలరాజుపురం గ్రామంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జయమ్మ



సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న రామన్,ఎంపీపీ శ్రీనివాసరావు, సత్యవతి



సంక్షేమం, ప్రగతి వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి



నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి



సూదివలసలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్

బుచ్చెయ్యపేట : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. గురువారం రాత్రి మండల శివారు పంచాయతీ మల్లాం గ్రామంలో ఆయన పల్లె నిద్ర కార్యక్రమం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న పాలన వచ్చిన తరవాత ఇప్పటి వరకు మల్లాం సచివాలయం పరిధిలో 486 మంది రైతులకు రైతు భరోసా, 388 మందికి పింఛన్లు, 293 మందికి అమ్మఒడి,567 మంది డ్వాక్రా మహిళలకి సున్నా వడ్డీ,491 మందికి వైఎస్సార్ ఆసరా,638 మందికి కోవిడ్ సమయంలో సహాయం,144 మందికి జగనన్న విద్యా దీవెన,183 మంది వైఎస్సార్ చేయూత,107 మందికి ఆరోగ్యశ్రీ ఆపరేషన్లు,124 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా మల్లాం సచివాలయంకు రూ, 15,63,25,262 నగదు అందించినట్టు విప్ ధర్మశ్రీ తెలిపారు. ఈ సంక్షేమం కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగనన్నను మళ్లీ గెలిపించాలని విప్ ధర్మశ్రీ కోరారు. రాత్రికి గ్రామంలో ఉన్న బోరా అప్పలనాయుడు ఇంటికి విప్ ధర్మశ్రీ వెళ్లి వారింట్లో భోజనం చేశారు. జెడ్పీటీసీ రాంబాబు, ఎంపీపీ నాగేశ్వరిదేవి,జిల్లా యాదవ సంఘం కన్వీనర్ కొండబాబు, మండల సచివాలయ కన్వీనర్ అప్పలనాయుడు,సర్పంచ్ బర్ల శివ, గ్రామ నాయకులు బోరా అప్పలనాయుడు, సోమునాయుడు,మురుగుతి శ్రీను, అర్జున, భరిణికాన మారిబాబు,లోవరాజు పల్లెనిద్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.

చోడవరం : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి ప్రజలు తమ సమస్యలు చెప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో భాగంగా మండలంలో గజపతి నగరంలో పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గురువారం రాత్రి ఈ గ్రామంలో పర్యటించారు. అంతకు ముందు పార్టీ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓ ఇంట్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బృందం పల్లె నిద్ర చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, డీసీఎంఎస్ చైర్మన్ నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యారావు, సర్పంచ్ మళ్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గంగరాజు, మండల అధ్యక్షుడు వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు సత్య, జిల్లా సహాయకార్యదర్శి చిమ్మినాయుడు, రాష్ట్ర హిస్టరీ అకాడమీ డైరెక్టర్ జగ్గారావు, సచివాలయ కన్వీనర్ అప్పారావు పాల్గొన్నారు.

గొలుగొండ: ప్రజలకు ఇచ్చిన హామీలు నూరుశాతం నెరవేర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. చీడిగుమ్మల-1లో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. 2019 ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు, నెరవేర్చిన విధానం గురించి ప్రజలకు వివరిస్తూ, చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలు గుర్తించి సమావేశంలో వివరించారు. వచ్చే ఎన్నికల్లో మంచి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బోద్యం, చీడిగుమ్మల సహకార బ్యాంక్ చైర్మన్లు రామకృష్ణ, పెద్దిరాజు, కొమిర, పుత్తడిగైరంపేట, గాదంపాలెం, నాగాపురం సర్పంచ్‌లు, రాజు, రమణ, శ్రీనువాస్, యూత్‌పార్టీ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు, ఎంపీడీవో డేవిడ్‌రాజు, ఎంపీటీసీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

రావికమతంలో పల్లెకు పోదాం

రావికమతం : పల్లెకు పోదాం కార్యక్రమం రావికమతంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ పైల రాజు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాధరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రావికమతం సచివాలయం పరిధిలో ఇంత వరకూ చేపట్టిన పలు అభివృద్ధి పనుల వివరాలతో బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ లబ్ధి

మాడుగుల రూరల్ : జగనన్న విప్లవాత్మక పాలనలో నాలుగున్నర సంవత్సరాలుగా ప్రతి ఒక్కరికి ఎంతో మేలు జరిగిందని మాడుగుల ఎంపీపీ వేమవరపు రామధర్మజ పేర్కొన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం ముకుందపురం గ్రామంలో గురువారం ప్రారంభమైంది. మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముకుందపురం గ్రామ సచివాలయం పరిధిలో సుమారు రూ.17 కోట్ల మేరకు లబ్ధిపొందారని అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండలరావు, మండల సచివాలయాల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ముకుందపురం, వంటర్లపాలెం సర్పంచ్‌లు కర్రి గణేశ్, అల్లాడ నాగేశ్వరావు, ఎంపీటీసీ సభ్యురాలు నాగరత్నం, పార్టీ నాయకులు శ్రీరామూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజేశ్, చెల్లంనాయుడు పాల్గొన్నారు.

మాకవరపాలెం: రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం మండలంలోని శెట్టిపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని సచివాలయం వద్ద ఏర్పాటు చేశారు. నాలుగున్నరేళ్లలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా మద్దతు పలకాలని ఎంపీపీ కోరారు. రాత్రికి నేతలంతా గ్రామంలోనే బస చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, వుమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరలక్ష్మి, నాయకులు భద్రాచలం, గొర్లి వాసు, సత్యనారాయణ, కృష్ణ, కార్యదర్శి రాజారావు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : చీడికాడ మండలం, అప్పలరాజుపురం గ్రామ సచివాలయం వద్ద గురువారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన పలకాన్ని ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు లాలం వరలక్ష్మి ప్రారంభించారు. అంతకు ముందు దివంగత మహానేత రాజశేఖరెడ్డి విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయాలు కన్వీనర్ ఈర్లె చైతన్య, సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు రమణబాబు పాల్గొన్నారు. అంతకు ముందు సచివాలయంలో ఎంపీడీఓ జయప్రకాశ్‌రావు, ఆధ్వర్యంలో మండల పంచాయతీ విస్తరణాధికారి కామేశ్వరావు సచివాలయం పరిధిలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

రోలుగుంట: మండలంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ఎం.కె.పట్నం సచివాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఇక్కడ అధికారులు, వలంటీర్లు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు గొర్లె రామన్ ఈ సచివాలయంలో జరిగిన అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం రూ.31 కోట్లు మంజూరు చేసిందన్నారు. విపక్ష లేకుండా అర్హులందరికీ పథకాలు అందించిందని చెప్పారు. సచివాలయంలో సంక్షేమ బ్యానర్‌ను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ నల్లి బోడమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ఇంటింటా వివరించాలి

నర్సీపట్నం: ప్రభుత్వ ఆదేశాల మేరకు పెదబొడ్డేపల్లి సచివాలయం, రూరల్ మండలం చెట్టుపల్లి సచివాలయంలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. నాలుగున్నరేళ్లలో జరిగిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఏర్పాటు చేసి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిని ఇంటింటా వివరించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రగతి, అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించాలన్నారు. వలంటీర్లు, వెల్ఫేర్ సిబ్బంది సచివాలయ పరిధిలో ఇళ్లకు వెళ్లి సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, పార్టీ టౌన్ అధ్యక్షుడు శివ, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ శ్రీను, వైస్ ఎంపీపీ రత్నం, మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ వెంకటరత్నం, ఎంపీడీవో జయమాధవి పాల్గొన్నారు.

వివక్షకు తావులేని పాలన

కె.కోటపాడు : రాష్ట్రంలో ప్రజలకు కులం, మతం, పార్టీ అన్నది లేకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా ప్రభుత్వం ద్వారా సీఎం జగన్ మేలైన పాలనను అందిస్తున్నారని అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. సూదివలస గ్రామ సచివాలయం వద్ద గురువారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్ళ కాలంలో సీఎం జగన్ పాలనలో సూదివలస గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందించిన నగదు వివరాలను తెలిపే సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిరెడ్డి సన్యాసినాయుడు, ఎంపీటీసీ రామునాయుడు, ఈవోఆర్డీ ప్రసాద్, ఎంఈవో ప్రసాద్, నాయకులు గొర్రుపోటు వెంకటరావు, రాజేష్, సత్యంనాయుడు, సతీష్, బుచ్చిరాజు పాల్గొన్నారు. అంతకుముందు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు.

నాతవరం : సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే మళ్లీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించాల్సి ఉందని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. మండలంలో ఎం.బెన్నవరం గ్రామ సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకుకావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్ ప్రారంభించారు. సచివాలయంలో సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధికి రూ.21.29 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. సర్పంచ్ మారిసి నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ అప్పలనర్స, వైస్ ఎంపీపీ మైనం శ్రీ నాగగోపీ, మండల ప్రత్యేక అధికారి జీవి.లక్ష్మి, ఎంపీడీవో హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ నర్సింహారావు పాల్గొన్నారు.

దేవరాపల్లి: రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రానికి మరలా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. వాకపల్లిలో సర్పంచ్ భగత రాజేశ్వరి అధ్యక్షతన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వాకపల్లి సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు ద్వారా అందించిన అభివృద్ధి పనుల వివరాలతో బోర్డులను జెడ్పీటీసీ సత్యం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బాబురావు ఆవిష్కరించారు. భాస్కరరావు మాట్లాడుతూ వాకపల్లి సచివాలయ పరిధిలోని వాకపల్లి, వెంకటరాజుపురం గ్రామాల్లో సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.47 కోట్లు లబ్ధి కలిగించడంతో పాటు, రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. బూరె బాబురావు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ మాయ మాటలతో ప్రజలను మోసం చేయగా, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చారన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి


- ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



డ్వాక్రా మహిళలకు సబ్సిడీ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ విఫ్ కరణం ధర్మశ్రీ అన్నారు. పీఎస్‌పేటలో జల్‌జీవన్ మిషన్ పథకంలో రూ. 60లక్షలతో చేపట్టనున్న ఇంటింటి కుళాయిల పైపులైన్ పనులకు ఎమ్మెల్యే ధర్మశ్రీ గురువారం శంకుస్థాపన చేశారు. డ్వాక్రా మహిళలకు సబ్సిడీపై మంజూరైన 250 గ్యాస్ కనక్షన్లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీటి సమస్య లేకుండా చేయడం జరిగిందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు,ఎంపీపీ కాసు, డీఈఈ శివకుమార్, ఏఈ కనకమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకట్రావు, ఎంపీటీసీలు శ్యామ్‌ప్రసాద్, లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబూరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నారాయణ రావు, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా మారాలి



తడి, పొడి చెత్త బుట్టలు అందజేస్తున్న నాయకులు

దేవరాపల్లి : జగనన్న స్వచ్ఛ సంకల్పం స్ఫూర్తితో స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని స్థానిక ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. ఈ మేరకు జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ నుండి సరఫరా చేసిన తడి చెత్త, పొడి చెత్త బుట్టలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీల సమక్షంలో పారిశుధ్య సిబ్బందికి వారి చేతుల మీదుగా గురువారం అందజేశారు. ప్రతి గ్రామాన్ని సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా మార్చేందుకు ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా బుట్టలలో వేసి పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, స్థానిక ఎంపీడీవో సుబ్బలక్ష్మి, ఇంచార్జ్ ఈవోపీఆర్డీ జి.సంతోషి నళిని, పరిపాలన అధికారి రమణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్డీవో విచారణ

రావికమతం : జెడ్.బెన్నవరం గ్రానైట్ క్వారీ ఘటనపై నర్సీపట్నం ఆర్డీవో హెచ్.వి. జయరాం గురువారం విచారణ చేపట్టారు. జెడ్.బెన్నవరం కొండపై నిర్వహిస్తోన్న బ్లాక్ గ్రానైట్ క్వారీ నిర్వాహకులు క్వారీ పరిసరాల్లో గల పలువురు రైతులకు చెందిన రెండెకరాల భూముల్లో క్వారీ వ్యర్థాలను వేస్తున్నారు. దీంతో ఆ రైతులు పలుమార్లు క్వారీ నిర్వాహకులను హెచ్చరించినా వారు పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించిన రైతులు క్వారీ వాహనాలను ఇటీవల అడ్డుకున్నారు. రైతులు, క్వారీ నిర్వాహకుల పరస్పర ఫిర్యాదుల మేరకు ఆర్డీవో జయరాం విచారణ జరిపారు.

తాగునీటి బోరు పనులకు భూమిపూజ



తాగునీటి బోరు పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్ రమణబాబు

మాడుగుల రూరల్ : కె.జె.పురం శివాలయంలో మంచినీటి బోరు నిర్మాణానికి భూమి పూజ చేసి గురువారం పనులు ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తి మేరకు శివాలయంలో తాగునీటి బోరు గురించి గ్రామస్తులు, భక్తులు విజ్ఞప్తి మేరకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మంచినీటి బోరు మంజూరు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

50 శాతం సబ్సిడీపై రుణాలు

మాడుగుల : జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై ఔత్సాహిక రైతులకు గొర్రెలు, మేకలు, కోళ్లఫారం ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్టు పాడేరు డివిజన్ పశువైద్యశాఖ ఉప సంచాలకుడు సీహెచ్.నరసింహులు తెలిపారు. మాడుగుల డాక్టర్ వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌లో పాడేరు డివిజన్ పరిధిలో గల 8 మండలాల పశువైద్యాధికారులతో జాతీయ లైవ్‌స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో జీవాలు పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య మెలకువలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఔత్సాహిక రైతులకు రూ.20లక్షల నుంచి కోటి రూపాయల వరకు సంబంధిత బ్యాంకు అనుమతితో రుణ సదుపాయం పొందవచ్చునన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బ్లూసెల్లోసెస్ వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ఉందన్నారు.

పాడిరైతుల అభివృద్ధికి నిరంతర కృషి

మాడుగుల రూరల్: విశాఖ డెయిరీ పాడి రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, కె.జె.పురం పాలసొసైటీ అధ్యక్షుడు యల్లపు వెంకట శ్రీనివాసరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన అధ్యక్షతన సొసైటీ మహాజన సభ 1వ పాలసొసైటీ భవనం వద్ద నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పాల సరఫరా పెంచి సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు కళ్లాలకు పోవు మార్గంలో గ్రావెల్ రోడ్లు వేయాలని తీర్మానించారు. సంఘ నివేదికను వేతన కార్యదర్శి ప్రసాద్ చదివి వినిపించారు.

కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక

దేవరాపల్లి : మండలంలోని వాకపల్లి షిర్డీ సాయి బాబా ఆలయం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్థానిక ఆలయ ధర్మకర్త మళ్ల జగన్నాథరావు సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో శంకర్ ఫౌండేషన్ కంటి వైద్యులు 87 మందికి కంటి పరీక్షలు జరిపారు. వీరిలో 30 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేసి బస్‌లో శంకర్ పౌండేషన్ కంటి ఆస్పత్రికి తీసుకెళ్లారు. శంకర్ ఫౌండేషన్ ఆప్తాలమిక్ ఆఫీసర్ హరి చందన, డిప్యూటీ మేనేజర్ ఎం.అరుణ్‌కుమార్ కోఆర్డినేటర్ అశ్విన్‌కుమార్ పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల అనుపోత్సవం

కె.కోటపాడు : పాచిలవానిపాలెం గ్రామస్తులు గౌరీపరమేశ్వరుల అనుపుమహోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న 145 మంది మహిళలకు వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, లోవలక్ష్మి పసుపు, కుంకుమ, జాకెట్లు, గాజులు అందించారు. గౌరీపరమేశ్వరులను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఆకుల సాయి ప్రసాద్ తదితరులు దర్శించుకున్నారు.

డ్రా పద్ధతిలో బాణసంచా దుకాణాల కేటాయింపు



మున్సిపల్ చైర్మన్ సుబ్బలక్ష్మి సమక్షంలో డ్రా తీయిస్తున్న మున్సిపల్ అధికారులు

నర్సీపట్నం: డ్రా పద్ధతిలో బాణసంచా దుకాణాలను విక్రేతలకు మున్సిపల్ అధికారులు కేటాయించారు. దీపావళి పండగ సందర్భంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటుకు 55 మంది దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి సమక్షంలో వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ రవిబాబు డ్రా తీయించారు. అపోహలకు తావులేకుండా అందరి సమక్షంలో డ్రా తీసి దుకాణాలు కేటాయించామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు కోనేటి రామకృష్ణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల రక్తదానం

నర్సీపట్నం: ఏరియా ఆస్పత్రి రక్త సేకరణ మొబైల్ వాహనం సిబ్బంది సహకారంతో విద్యుత్ ఉద్యోగులు గురువారం ప్రత్యేక రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణారావు సమక్షంలో కార్యాలయ సిబ్బంది, డివిజన్ పరిధిలోని ఉద్యోగులు రక్తదానం చేశారు. సేవా దృక్పథంతో రక్తదానం చేయాలని నిర్ణయించుకున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఏడీఏ సత్యానందం, జేఏవో ఆనంద్, టౌన్ ఏఈ మనోజ్‌కుమార్, సత్తిబాబు పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

మాడుగుల రూరల్ : ఈ నెల 14వ తేదీ నుంచి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మాడుగుల గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్టు గ్రంథపాలకుడు యడ్ల వెంకటేశ్వర్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 వ తేదీన వారోత్సవాలు ప్రారంభమవుతాయని, అలాగే బాలల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 15వ తేదీన ధరావత్తు సేకరణ, పుస్తక ప్రదర్శన, సాయంత్రం మత్తు పదార్థాలపై అవగాహన, పుస్తకాలు చదవడం వల్ల ప్రయోజనాలు సదస్సు, 16న గ్రంథాలయ ఉద్యమంలో కృషి చేసిన వారి గురించి ప్రసంగం, సాయంత్రం విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు, 17న చర్చా గోష్టి, సాయంత్రం విద్యార్థులకు రీడింగ్ పోటీలు, 18న విద్యార్థులకు, నిరుద్యోగులకు గ్రంథాలయాలు ఉపయోగంపై చర్చా కార్యక్రమం, సాయంత్రం దేశభక్తి పాటల పోటీలు, 19న మహిళా దినోత్సవం, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి నిర్వహిస్తామన్నారు. 20న డిజిటల్ లైబ్రరీ అవగాహన, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం ఉంటాయన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా..

మాకవరపాలెం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని పలు పాఠశాలలను గురువారం ఆమె సందర్శించారు.